# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 08 మే, 2026 | పేజీలు : 06


## నిర్మల్ పల్లెల్లో 'కో–ఆప్షన్ సెగ'..పదవుల వేటలో ఆశావహులు!




వివరాలు మెయిన్‌లో...

## రాఘవపట్నం అభివృద్ధికి ప్్రత్యేక నిధులు కేటాయిస్తా



వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కీర్తీ శేషులు కాసారపు రాజలింగం గౌడ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో రాజలింగం ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని రాజలింగం గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . గ్రామ సర్పంచిగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రాజలింగం గౌడ్ చేసిన సేవలను మంత్రి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజలింగం గౌడ్ ఆశయ సాధనకు ఆయన కుటుంబ సభ్యులు చేస్తున్న కృషికి తనవంతుగా సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.తండ్రి యొక్క ఆశయ సాధనలో కుమారులు తిరుపతి, అరవింద్,ప్రవీణ్ కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన రాజలింగం గౌడ్ కోడలు భవాని సర్పంచ్ గా ఎన్నికయ్యారని ఎన్నికల సమయంలో భవాని గ్రామ అభివృద్ధి తో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

మిల్లర్లు వేగంగా అన్‌లోడ్ చేసుకోవాలి* తాలు, తరుగు పేరిట కొర్రీలు వద్దు

పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫన్ రవీంద్ర



**ప్రజాపక్షం/కరీంనగర్:**జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని, రానున్న 15 రోజులు అప్రమత్తంగా ఉండాలని, మిల్లర్లు వేగవంతంగా ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్టీఫన్ రవీంద్ర మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో పెద్ద మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోళ్ల కోసం కేంద్రాల్లో ముందు నుంచే సిద్ధమవ్వాలని అన్నారు. సమస్య ఎక్కువగా ఉన్న కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లు పై ముందుగా దృష్టి సారించాలని తెలిపారు. స్థానిక హమాలీలకు ప్రాధాన్యత ఇస్తూ వారితో మాట్లాడి హమాలీ కొరత పరిష్కరించాలని తెలిపారు. అవసరమైతే నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల నుండి హమాలీలను మాట్లాడుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వారికి ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అందించాలని అన్నారు. ధాన్యం రవాణా కోసం మరో 200 అదనపు వాహనాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కొన్న ధాన్యాన్ని వెంటనే కేంద్రాల నుండి మిల్లులు, స్టోరేజీ కేంద్రాలకు తరలించాలని అన్నారు. మిల్లర్లకు అన్ని విధాలా సహకరిస్తామని, తాలు, తరుగు పేరుతో ధాన్యం కొనుగోళ్లలో కొర్రీలు పెట్టవద్దని అన్నారు. రైతులకు చెల్లింపు ప్రక్రియలో ఆలస్యం చేయవద్దని ఆదేశించారు. అన్ని శాఖలు మిషన్ మోడ్ లో పనిచేస్తూ రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా మాట్లాడుతూ రానున్న 15 రోజులు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో టీం సిద్ధంగా ఉండాలని తెలిపారు. కొనుగోళ్లు, రవాణా ప్రక్రియలో ఎక్కడా ఆలస్యం చేయవద్దని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర, రమేష్ బాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నకిలీ పత్రాల ముఠా గుట్టురట్టు: ఐదుగురు అరెస్ట్



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** నకిలీ జనన ధృవీకరణ పత్రాలు, ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులను సృష్టిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను మావల పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్‌పిఅఖిల్ మహాజన్ గురువారం వివరాలు వెల్లడించారు. పట్టణంలోని దస్నాపూర్ రోడ్డులో నకిలీ పత్రాలు జారీ చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ పిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారు. నిందితులు మొబైల్ యాప్స్ ద్వారా పత్రాలను ఎడిట్ చేసి, ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కో పత్రానికి రూ.1500 నుంచి రూ.3000 వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. వీరి వద్ద నుండి 280 డిజిటల్ పత్రాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ పత్రాలను కేవలం అధికారిక మీ సేవా కేంద్రాల్లోనే పొందాలని, నకిలీ పత్రాలు వాడటం నేరమని ఎస్‌పిహెచ్చరించారు. డిఎస్పీ జీవన్‌రెడ్డి, మావల ఎస్‌హెచ్‌ఓ రాహుల్ కాంత్, సిఐ స్వామి పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత




వివరాలు మెయిన్‌లో...

## రైతులకు సౌర విద్యుత్‌పై అవగాహన



**ప్రజాపక్షం/మానకొండూర్:**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా గురువారం మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని ధనలక్ష్మి సొసైటీ ఆవరణలో విద్యుత్, వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యంగా పి.ఎం కుసుమ్ పథకం, సోలార్ పంప్ సెట్ల ఏర్పాటు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, రైతులకు లభించే సబ్సిడీల గురించి, రైతులకు విద్యుత్ సంస్థ అందిస్తున్న సేవలు, సౌర విద్యుత్ గురించి అవగాహన కల్పించారు. రైతులకు వివిధ అంశాలపై వ్యవసాయ శాఖ అధికారి సలహాలు,సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ విద్యుత్ ఎఇఆర్.సత్యనారాయణ, చెంజర్ల విద్యుత్ ఎఇ లక్ష్మణామూర్తి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పారుపల్లి శ్రీనివాస్ రెడ్డి ,రైతులు పాల్గొన్నారు.

## 9,10 తేదీల్లో ప్రజానాట్య మండలి కళాకారుల శిక్షణా శిబిరం

**ప్రజాపక్షం/కరీంనగర్:**ఈనెల 9, 10 తేదీలలో కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగే తెలంగాణ ప్రజానాట్యమండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాకారుల శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దుడ్డేల సమ్మయ్య ఒక ప్రకటనలో కోరారు. ఈ శిక్షణా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ,ప్రజానాట్య మండలి రాష్ట్ర నిర్మాణ బా ధ్యులు కలవేన శంకర్ ప్రారంభిస్తారని, రాష్ట్ర ఉపాధ్యక్షుడుకన్నం లక్ష్మి నారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతారని, రెండు రోజుల పాటు జరిగే శిక్షణకు జిల్లాలోని ప్రజానాట్య మండలి కళాకారులతో పాటు డప్పు కళాకారులు ఇతర అన్ని రంగాల కళాకారులు హాజరయ్యి విజయవంతం చేయాలని సమ్మయ్య కోరారు.

## మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మందాటిరాము

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ఎల్లారెడ్డిపేట మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మందాటి రాముయాదవ్‌ను ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు.అన్నిగ్రామాల ఉపసర్పంచుల సహకారంతో కమిటీని ఏర్పాటు చేశామన్నారు.ఏ సమస్యలు ఎదురైన తమవంతు కృషిచేస్తానని మీడియా సమావేశంలో మాట్లాడారు.అందరు కలిసి తనకు మద్దతుగా నిలిచిన ఉపసర్పంచ్‌లకు,సింగిల్విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి,మాజీ జెడ్‌పిటిసిచీటిలక్ష్మణ్‌రావు, సెస్‌డైరక్టర్ వర్సకృష్ణహరి,బందారపుబాల్‌రెడ్డి తదితరులు ప్రజాప్రతినిధుల బృందం పాల్గొన్నారు.సహకరించిన వారందరికి కృతజ్ఞతలుమందాటిరాము పేరుపేరున తెలిపారు.

## పిఎం కుసుం పథకం ఎవరిది..? పిఎం ఫోటో పెట్టరా...?

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి మండిపాటు

**ప్రజాపక్షం/మానకొండూర్:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారము ప్రోగ్రాంలో భాగంగా గురువారం గంగిపల్లి గ్రామంలోని ధనలక్ష్మి ధాన్య విత్తన రైతు పరస్పర సహకార పరిమిత సంఘం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక మాజీ ఎంపిటిసి రంగు భాస్కరాచారి అధికారుల తీరుపై మండిపడ్డారు. వ్యవసాయ క్షేత్రాలు, సౌర విద్యుత్ కేంద్రాలు (పిఎం కుసుం పథకం) అంశంపై సమావేశం చేపట్టినప్పుడు, ఆ పథకాన్ని ప్రవేశపెట్టింది ఎవరు..? ఆ పథకం ద్వారా నిధులు అందిస్తుంది ఎవరు..? అనే విషయంపై అధికారులకు అవగాహన లేదా.? అని రంగు భాస్కరాచారి ప్రశ్నించారు. పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వ నిధులతో పిఎం కుసుం పథకం అమలవుతుందని, అలాంటప్పుడు కనీసం దేశ ప్రధాని ఫోటో పెట్టక పోవడం అధికారులకు తగదన్నారు. పిఎం కుసుం పథకం ద్వారా పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వ నిధులతో రైతులకు సోలార్ పంపుసెట్లు సబ్సిడీతో అందిస్తుందని ఆయన తెలిపారు. అలాంటి గొప్ప పథకం అమలు చేయడానికి, విధివిధానాలు తెలియజేయడానికి సమావేశం ఏర్పాటు చేసి, ఆ పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం, కార్యక్రమం ఫ్లెక్సీలో పిఎం ఫోటో పెట్టకపోవడం భావ్యం కాదన్నారు. అధికారులు రాష్ట్ర ప్ర భుత్వానికి తొత్తులుగా మారారని రంగు భాస్కరాచారి ఘా టువ్యాఖ్యలుచేసి,సమావేశాన్నిబహిష్కరించివెళ్లిపోయారు.

## 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే




**ప్రజాపక్ష/కరీంనగర్:**అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్ఎస్ 2020) కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఎల్‌ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌ఆర్ఎస్ ఫీజు, ఇతర ఛార్జీల చెల్లింపుపై 25 శాతం రాయితీ (రిబేట్) ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ 131 జారీ చేసిందని పేర్కొన్నారు. 2020లో ఎల్‌ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకుని, ఇంకా ఫీజు చెల్లించని వారు లేదా పాక్షికంగా చెల్లించిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. 25 శాతం ఫీజు రాయితీ కేవలం మే 1, 2026 నుండి జూలై 31, 2026 వరకు చెల్లించే వారికి మాత్రమే వర్తిస్తుందని, ఈ రాయితీ ద్వారా ప్లాట్ యజమానులు తక్కువ మొత్తంతో తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవచ్చని పేర్కొన్నారు. క్రమబద్ధీకరణ వల్ల భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లు, బ్యాంక్ రుణాలు, ని ర్మాణ అనుమతులు పొందడం సులభతరమవుతుందని తె లిపారు. ఎల్ ఆర్ఎస్ 2020 దరఖాస్తుదారులు గడువులో పు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించి, ప్రభుత్వం కల్పించిన ఈ భారీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎ ల్‌ఆర్ఎస్ రాయితీ పై దరఖాస్తుదారులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు జమ్మికుంట చొప్పదండి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లు ఎల్‌ఆర్ఎస్ రాయితీ పథకంపై హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో కరీంనగర్ హుజురాబాద్ జమ్మికుంట చొప్పదండి మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ తదితరులు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## వివాదాల్లో ఉన్న మిల్లుకు ధాన్యం కేటాయింపుపై అభ్యంతరం

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### మిల్లు భాగస్వామి ఎల్లెంకి సుధాకర్ డిమాండ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి మండలం పెద్దబొంకూరులోని సాయి గణేష్ ఇండస్ట్రీస్‌లో నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కేటాయిస్తున్న అధికారులపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ మిల్లు భాగస్వామి ఎల్లెంకి సుధాకర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం ఆయన పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎల్లెంకి సుధాకర్ మాట్లాడుతూ తమ మిల్లులో నెలకొన్న వివాదాల గురించి అధికారులకు ముందే వివరించినప్పటికీ పట్టించుకోకుండా ధాన్యం కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.మిల్లులో మొత్తం తొమ్మిది మంది భాగస్వాములు ఉండగా,గత కొంతకాలంగా ఆర్థిక,వ్యాపార లావాదేవీలపై వివాదాలు నడుస్తున్నాయని పేర్కొన్నారు.మేనేజింగ్ పార్టనర్లుగా ఉన్న ఎల్లెంకి రవీందర్,ఎల్లెంకి మధుకర్ మరణించిన నేపథ్యంలో మిల్లుకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు.అయితే మరో భాగస్వామి ఎల్లెంకి దివాకర్ ఫోర్జరీ సంతకాలు,నకిలీ పత్రాలు సృష్టించి అధికారులను,మిగతా భాగస్వాములను మోసం చేస్తూ మిల్లును నిర్వహిస్తున్నారని ఆరోపించారు.గత ఐదేళ్లుగా భాగస్వామ్య ఒప్పందాలను ఉల్లంఘిస్తూ లాభాల్లో వాటా ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇండియన్ పార్టనర్‌షిప్ చట్టం ప్రకారం భాగస్వాములందరి అంగీకారం లేకుండా ఎలాంటి ధాన్యం కేటాయింపు ఒప్పందాలు జరగకూడదని,కానీ పౌర సరఫరాల శాఖ అధికారులు దివాకర్‌తో కుమ్మక్కైనిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు.ఈ యాసంగి సీజన్‌లో కూడా మిల్లుకు ధాన్యం ఇవ్వవద్దని ఏప్రిల్ నెలాఖరులో జిల్లా కలెక్టర్‌కు,సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని,మళ్ళీ అదే మిల్లుకు ధాన్యం కేటాయించడం శోచనీయమని అన్నారు.తమకు తెలియకుండా కేటాయించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకుని ప్రభుత్వానికి సీఎంఆర్ ఎగవేస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు.సాధారణంగా మిల్లర్లు ఎగవేతకు పాల్పడితే భాగస్వాములందరిపై క్రిమినల్ కేసులు పెడతారని,ఇవన్నీ తెలిసి కూడా అధికారులు అక్రమంగా ధాన్యం కేటాయిస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి,బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సుధాకర్ కోరారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాట్లు పూర్తి

### 9న రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

### హాజరు కానున్న ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/ముత్తారం :** అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ జమదగ్ని ముని సమేత శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి యంత్ర, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఈనెల తొమ్మిదో తేదీ శనివారం ఉదయం 9 గంటల 42 నిమిషాలకు అంగరంగ వైభవంగా జరగనుంది. శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి యంత్ర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తోపాటు పలువురు నాయకులు పాల్గొంటున్నారని అలాగే ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, అధికారులు,గ్రామస్తులు, పార్టీల అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని రేణుక ఎల్లమ్మ తల్లి దివ్య ఆశీస్సులు పొందాలని గౌడ సంఘం నాయకులు కోరుతున్నారు.

## యశోదలో 102 ఏళ్ల వృద్ధురాలికి శస్త్రచికిత్స విజయవంతం

**ప్రజాపక్షం /కరీంనగర్ టౌన్:**వయస్సులో సంబంధం లేకుండా నిపుణుల పర్యవేక్షణలో వైద్యం అందిస్తే వారు మళ్లీ సాధారణ జీవితం గడపవచ్చని ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ వివేకానంద భీమిశెట్టి తెలిపారు. గురువారం నగరంలోని యశోద మెడికల్ సెంటర్‌లో మీడియాతో మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన 102 ఏళ్ల వృద్ధురాలు సత్యమ్మకు నడుము శస్త్రచికిత్స విజయవంతం చేసిన సందర్భంగా నగరంలోని యశోద ఆసుపత్రిలో వివరాలు వెల్లడించారు. కుడి నడుము భాగం విరిగి (ఐటి ఫ్రాక్చర్) తీవ్ర గాయంతో చేరిన వృద్ధురాలికి వృద్ధాప్య సమస్యలు ఉన్నప్పటికీ సవాలుగా తీసుకుని సర్జరీ చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ జరిగిన మరుసటి రోజు ఆమెను నడిపించామని , రెండు వారాల్లోనే ఆమె కోలుకుని తన పనులు తాను చేసుకునే స్థాయి చేరుకున్నారని పేర్కొన్నారు. సరైన చికిత్స తోడైతే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని నిరూపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆమె స్వగ్రామంలో పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో సీనియర్ మేనేజర్ సుధీర్ రడ్డి, శ్రావణ్ తదితరులున్నారు.

## సింగిల్విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎల్లారెడ్డిపేట సొసైటీ సింగిల్విండో చైర్మన్‌గా గుండారపు కృష్ణారెడ్డి అధికారికంగా భాధ్యతలు స్వీకరించారు.సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చార్జ్ తీసుకున్నారు.ఈ సందర్భంగా సొసైటీ డైరక్టర్లు సిబ్బంది హాజరై నూతన చైర్మెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.రైతులకు మెరుగైన సేవలు చేస్తనని అందుకు ఎల్లవేళల కృషి చేస్తానని సహకార సంఘం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని మీడియాతో మాట్లాడారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని అన్ని గ్రామాల రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని ఉరుములు,మెరుపులతో కూడిన వర్షసూచనలు ఉన్నాయని ఎల్లారెడ్డిపేట వ్యవసాయఅధికారి రాజశేఖర్ గురువారం మీడియా ప్రకటన విడుదల చేశారు.ఆదిలాబాద్,నిర్మల్,కామారెడ్డి,అంతటా భారివర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రానున్న రెండు రోజులలో అప్రమత్తంగా ఉండాలని వడ్లపై టార్ఫలిన్లు పరుచుకోవాలని అన్నారు.ఆసిఫాబాద్,రాజన్నసిరిసిల్లా మీదుగా వర్షాలు విస్తరించి ఉండటం వలన జాగ్రత్తగా ఉండాలని ఎత్తైన చెట్లవద్ద నిలకడగా ఉండవద్దని జాగ్రత్తలు చెప్పారు.

## నిబంధనలు పాటించని ఓక్లే పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:**గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా , విద్య ప్రమాణాలను తుంగలో తొక్కుతున్న ఓక్లే పాఠశాల పై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి జి. శారద కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం,ఎన్ఎస్.యు.ఐ, రాష్ట్ర కార్యదర్శి బైరిమల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రామగుండం మండలం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని జనగామ శివారులో రంగు రంగుల కరపత్రాలతో,హంగు ఆర్భాటాలతో, లేనివి ఉన్నట్టుగా , పారిశ్రామిక ప్రాంత ప్రజలను ఆకర్షించే విధంగా, ఫ్లెక్సీలతో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను, విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న, ప్రభుత్వ నిబంధనలు పాటించని ఓక్లే పాఠశాల పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని విద్యార్థి సంఘాలుగా కోరగా సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్నకొండ సాయి ఆజాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్‌లో బడిబాట



ప్రజాపక్షం/రాయికల్ : ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన విద్య నేర్పుతున్నారని అందరూ వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ సర్పంచ్ పిలుపునిచ్చారు. మార్చి 2026 లో జరిగిన పదవ తరగతి పరీక్షల యందు 100% ఉత్తీర్ణత సాధించారని విద్యార్థిని,విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి,ఉప సర్పంచ్,వినయ్, ఎపిపిసి చైర్ పర్సన్ అంజలి ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్,వసంతరావు, రవికుమార్, రాతిలాల్ రాజాశేఖర్,రాజన్న, జీవన్ రెడ్డి,శంకరయ్య, క్రిష్ణ ప్రసాద్,బడిబాటలో భాగంగా డీజే తో గ్రామంలోని వీధి వీధికి తిరుగుతూ పాఠశాలల్లో అడ్మిషన్ల కొరకై ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం పంపిణీ

ప్రజాపక్షం/ధర్మపురి : పురపాలక సంఘం 10 వార్డు పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం కౌన్సిలర్ సంగి ఆనంద్ పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆనంద్ మాట్లాడుతూ చిన్నారులు,గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు.అనంతరం పాలు,గుడ్లు,పప్పులు,బియ్యం,నూనె,బాలామృతం పంపిణీ జరిపారు. అంగన్వాడీ టీచర్ జరీనా సుల్తానా పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులారా ఏకంకండి



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లోత్తునూర్ గ్రామంలోని చర్చ్ ఆవరణలో క్రిస్టియన్ డెమొక్రటిక్ ఫోరం (సిడిఎఫ్ )ధర్మపురి నియోజకవర్గం పాస్టర్లు గురువారం నియోజకవర్గ పాస్టర్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ (సిడిఫ్ )నేషనల్ ట్రెజరర్ బెన్నీ పాస్టర్ మాట్లాడుతూ దళితులు క్రైస్తవ్యం తీసుకున్నంత మాత్రాన కుల వివక్షకు గురవుతున్నారని అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వము దళిత క్రైస్తవుల పైన వివక్షత జరుగుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న నాయకులు నోరు విప్పడం లేదు అని ఇది చాలా దురదృష్టకరమైనదని అన్నారు. ఈ నెల 12న కరీంనగర్‌లో మందకృష్ణ మాదిగ బహిరంగ సభ కార్యక్రమం,ఉన్నందున దళిత క్రైస్తవులంతా ఏకమై చలో కరీంనగర్ పిలుపునివ్వాలని తెలిపారు .నియోజకవర్గంలోని దళితుల దళిత క్రైస్తవులు అందరూ ఇట్టి సభకు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. పాస్టర్స్ ఓరగంటి డేవిడ్,బ్రదర్ నెహెమ్యా ,తదితర పాస్టర్ పాల్గొన్నారు.

# తల్లిని కొట్టి ఇంట్లోంచి గెంటేసిన కర్కష కొడుకు



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన కాముని లక్ష్మి అనే వృద్ధ తల్లిని కొడుకు శ్రీనివాస్ కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగా జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌ను ఆశ్రయించింది. ఆయన సాయంతో ఆర్డిఒకు ఫిర్యాదు చేసింది. అనంతరం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో ఆ వృద్ధ తల్లి విలేకరులతో మాట్లాడుతూ నా భర్త మరణించిన పరిస్థితిలో నాకు ఆరుగురు కొడుకులు ఉన్నప్పటికీ వారు నన్ను పోషించడం లేదన్నారు. అనారోగ్యంతో ఉన్న నాకు ఎలాంటి వైద్య ఖర్చులు పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .నా మూడవ కుమారుడు శ్రీనివాస్ నన్ను కొట్టి ఇంట్లోంచి గెంటి వేశాడని, రోదిస్తూ, వారిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం కోసం సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడుహరి అశోక్ కుమార్ సాయంతో ఆర్డిఒకు ఫిర్యాదు చేయగా నా మూడో కొడుకుపై కేసు నమోదు చేశారని, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయంతో జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేస్తానని తెలిపింది. ఫిర్యాదు మేరకు వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం సెక్షన్ 2(b), సెక్షన్ 23 కింద తల్లి ని పోషించని కొడుకులపై, తల్లిని కొట్టి ఇంట్లోంచి గెంటివేసిన మూడో కొడుకపై వృద్ధుల సంరక్షణ చట్టము కింద కేసు నమోదు అయినట్లు, తల్లి దండ్రులను నిరాదరణకు గురిచేసే వారికి 6నెలల జైలు శిక్ష విధించే అధికారం ఆర్డిఒకు ఉందని, తల్లి దండ్రుల నుంచి కొడుకులు తీసుకున్న ఆస్తులను తిరిగి తల్లి దండ్రుల పేరిట మార్చేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, ప్రతి నిధులు గౌరి శెట్టి విశ్వనాథం, కే. సత్యనారాయణ, బొబ్బాటి కరుణ,తదితరులున్నారు.

# కొండగట్టు అంజన్నకు ఐఎస్ఒ గుర్తింపు రావడంపై హర్షం

ప్రజాపక్షం/మల్యాల :ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ గుర్తింపు జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ ఐఎస్ఒగుర్తింపు రావడం ఆలయఇఒఅంజనా రెడ్డి, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈవో మాట్లాడుతూ...ఐ ఎస్ ఒ నిర్ధిత ప్రమాణాల ప్రకారం కొండగట్టుఆలయ పరిపాలన, భక్తులకు అందిస్తున్న సేవలు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు,నిర్వహణ వ్యవస్థలను పరిశీలించిన అనంతరం ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఐఎస్వో ప్రతినిధులు శ్రీమతి రామలక్ష్మీ ,సత్యసాయి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) ఎస్ అంజనారెడ్డి స్వీకరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగా చేపట్టిన చర్యలకు గుర్తింపుగా ఈ ధ్రువీకరణ లభించడం విశేషమని ఈఓ ఎస్. అంజనారెడ్డిఅ తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు దర్శించుకునే ఆధ్యాత్మిక క్షేత్రంగా కొండగట్టు ప్రసిద్ధి చెందింది. ఐఎస్వో ధ్రువీకరణ లభించడం ద్వారా ఆలయ సేవలకు మరింత విశ్వసనీయత, గుర్తింపు లభించడం, ఇటీవల నీతి ఆయోగ్ దివ్య భారత్ పేరుతో విడుదల చేసిన నివేదికలో కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం పై భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# భీమ్ రాజ్ పల్లిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

ప్రజాపక్షం/గొల్లపల్లి: జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని భీమ్ రాజ్ పల్లి గ్రామ శివారులో గత వారం రోజులుగా అత్యంత ఉత్సాహభరితంగా సాగిన బి బి కెబి ఆర్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మండలంలోని వివిధ ప్రాంతాల నుండి 12 జట్లు తలపడగా తుది పోరులో లక్ష్మీ పూర్ జట్టు ఘన విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో భీమ్ రాజ్ పల్లి జట్టు రన్నర్ ప్‌గా నిలిచింది.టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి విజేత లక్ష్మీ పూర్ జట్టుకు రూ.10,000 నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు.ఈ ప్రైజ్ మనీని సర్పంచ్ తన తండ్రి స్వర్గీయ కొలగాని వెంకయ్య జ్ఞాపకార్థంగా ప్రదానం చేశారు. అదేవిధంగా రన్నరప్‌గా నిలిచిన భీమ్ రాజ్ పల్లి జట్టుకు గ్రామ ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ ఆమె కుమారులు బి బి కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మన నరేందర్ కలిసి రూ.5,000 నగదు తో పాటు ట్రోఫీ బహుమతిగా అందజేశారు. అలాగే మేనేజ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బౌలర్, బెస్ట్ కీపర్ లకు ట్రోఫీలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత గంగాచారి మాట్లాడుతూ యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం క్రీడాకారులను ప్రోత్సహించడం సంతోషంగా ఉందన్నారు. బి బి కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొమ్మన కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంది. వారికి సరైన వేదికను కల్పించడమే బి బి కే ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం. గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలని భవిష్యత్తులో కూడా యువత కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు క్రీడా పోటీలు నిర్వహిస్తాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు దాసరి తిరుపతి గౌడ్, జెల్లా అఖిల అనిల్, జక్కుల పావని దస్తగిరి,బెక్కెం గంగయ్య, ముదాం గౌతమి జానా రెడ్డి,కాషా అంజలి గంగాధర్, ఉప సర్పంచ్ రజిత తిరుపతి, వార్డు సభ్యులు దీవెన బాబు, రేవెళ్లె కుమార్ గౌడ్, గ్రామ పెద్దలు కంది స్వామి,సింగారపు లచ్చయ్య, సామల జనార్దన్, బొమ్మన వెంకటేశం,దాతలు సింగారపు మహేష్,బొమ్మన శశి కుమార్ ,టోర్నమెంట్ కమిటీ సభ్యులు, వాలంటీర్లు, వార్డు సభ్యులు గ్రామస్థులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి నాగినేని ఆర్థిక సాయం



ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన ఉప్పు ప్రమీలరాజేశం దంపతుల కుమార్తె వివాహానికి మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు అండగా నిలిచారు.ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఆయన బుధవారం నూతన వధూ వరులను ఆశీర్వదించి రూ. 5,000 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,ముఖ్యంగా పిల్లల చదువులకు,భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర మల్లయ్య,వార్డు సభ్యులు అనిల్ కుమార్, రమేష్,మాజీ ఎంపిటిసిసమ్మయ్యతో పాటు నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు లేకున్నా మేమున్నాం

ప్రజాపక్షం /మెట్‌పల్లి : ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోయినా బాధ్యత గల యువత ఉంటే గ్రామ అభివృద్ధికి ఎలాంటి అడ్డంకులు ఉండవని మెట్‌పల్లి మండలం రాజేశ్వరరావుపేట్ యువకులు నిరూపించారు.పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ గ్రామ యువత చేపట్టిన కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. రాజేశ్వరరావుపేట్ గ్రామంలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు యువత ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూరం రాజేష్ నాయకత్వం వహించగా,ఎన్నం రమేష్, ఎన్నం శేఖర్, షబ్బీర్, రాహుల్, ప్రకాష్,రాజకుమార్ తదితర యువకులు పాల్గొని విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చెన్నక్క రాజేశం ముందుకు వచ్చి ప్రతి విద్యార్థికి రూ.1,000 నగదు ప్రోత్సాహకంగా అందజేసి వారి ఉన్నత చదువులకు తోడ్పాటును అందించారు.

## బిజెపి పట్టణ అధ్యక్షుడికి సన్మానం

ప్రజాపక్షం/రాయికల్ : శివాజీ గోనెకాపు రెడ్డి యువజన సంఘ భవన నిర్మాణము కోసం ఎంపి నిధుల నుండి 4 లక్షల రూపాయలు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన బిజెపి పట్టణ అధ్యక్షులు కుర్మ చిన్న మల్లారెడ్డిని గోనేకాపు రెడ్డి సంఘ సభ్యులందరూ గురువారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి, పాతూరి రమాపతి రెడ్డి,జలపతి రెడ్డి,లింగా రెడ్డి,కొయ్యడి మహిపాల్ రెడ్డి,ఎద్దండి రాజు రెడ్డి, కుర్మ రాము రెడ్డి,నారాయణ రెడ్డి,రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజ రెడ్డి, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కార్యవర్గం,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం - అపార నష్టం

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ పట్టణంలో గురువారం అకాల వర్షం కురిసింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి, మొక్కజొన్న పంట నీట మునిగింది.ఇంకా కొందరు రైతులు ఇప్పటికీ వరి పంటను కోయకపోవడంతో పంట నేల రాలింది. గాలివాన బీభత్సం తో మామిడి కాయలు నేలరాలాయి.దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వంఆదుకొనిపంటనష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు.

## ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాపక్షం / చందుర్తి : మండల కేంద్రం లోని సాయిబాబా ఆలయ 34 వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన పుల్లూరి భూమయ్య ఆలయ నిర్మాణాన్ని చేయగా అప్పటి ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు.ఈ వేడుకల్లో భాగంగా భూమయ్య తనయుడు మల్లేశం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పులి సత్యం , మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్,నాయకులు గొట్టె ప్రభాకర్, పొంచెట్టి తిరుపతిపాల్గొన్నారు.

## వైభవంగా రైతు వారం కార్యక్రమం



ప్రజాపక్షం/ముత్తారం:ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ముత్తారం మండలంలోని మైదంబండ రైతు వేదికలో రైతు వారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంథని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. అంజని రైతులకు కీలక సూచనలు చేశారు.నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ.. పంట మార్పిడి ద్వారా కలిగే లాభాలను, మితిమీరిన రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు.అనంతరం ఉద్యాన శాఖ అధికారు లు మాట్లాడుతూ.. కూరగాయలు, పండ్ల తోటల సాగుతో పాటు ఆ యిల్ పామ్ సాగులో ఉన్న లాభాలను, ప్రభుత్వ ప్రోత్సాహకాలను వి వరించారు. మైదంబండ,దర్యాపూర్ సర్పంచులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు తమ సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బియ్యని శివకుమార్,రాపెల్లి రాజయ్య,పెగడ తిరుమలకుమార్, మండల వ్యవసాయ అధికారి జె. అనూష, ఏఈఓ.జి. హారిక, హెచ్ఇఒ రాజశేఖర్, ఆయిల్ పామ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అజ య్, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రూ.3,50,000 ఎల్ ఒసి అందజేత

**ప్రజాపక్షం/మోర్తాడ్‌:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన పాలెం రాజారెడ్డి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. అపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా వైద్య సహాయం కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 3,50,000 ఎల్‌ఓసి ని అందించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బోధన్ గోశాలకు పశుగ్రాసం అందజేత

**ప్రజాపక్షం/ఎడపల్లి:** బోధన్ పట్టణంలోని శివాలయం వద్ద గోశాలలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గోశాలలో ఉన్న ఆవులకు పశుగ్రాసం(ఎండు గడ్డి) మొత్తం కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని అంబం(వై) గ్రామానికి చెందిన రైతులు, నాయకులు సున్నపు ఒడ్డెన్న, జుట్టు నరేందర్, కురుమే మల్లయ్య సున్నపు కిషన్ అనే రైతులు స్పందించి పశుగ్రాసంను గోశాలను అందచేశారు. వారు తమ వంతుగా 185 గడ్డి కట్టలను గురువారం బోధన్ గోశాలకు అందచేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వహకులు, బోధన్ పట్టణ వాసులు ఎడపల్లి మండల రైతులను, నాయకులను అభినందించారు.

## ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయండి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** హైదరాబాదులో ఈనెల 10వ తేదీన జరగనున్న ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను వివరిస్తూ, త్వరలో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.దళితుల పక్షపాతి నరేంద్ర మోడీ అని మాట్లాడుతూ భారత ప్రధానిగా మూడవసారి ఎన్నికైన తర్వాత తెలంగాణకు వస్తున్న నరేంద్ర మోడీ, సుమారు రూపాయలు 8వేల కోట్ల అభివృద్ధి పనులను జాతికి అంకితం చేయనున్నారని తెలిపారు.దళిత సంక్షేమం, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీజేపీ పనిచేస్తోందని, కాంగ్రెస్ ఎన్నడూ అంబేద్కర్ను గౌరవించలేదని విమర్శించారు. బీజేపీ హయాంలోనే అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థాలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.విద్యార్థులకు చేయూతను అందించడానికి అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా దళిత విద్యార్థులకు విదేశీ విద్య కోసం అండగా ఉంటున్నామని తెలిపారు. తెలంగాణలోని 59 దళిత కులాలు ప్రధాని మోడీకి బ్రహ్మరథం పడుతున్నాయని ఆయన వెల్లడించారు.అలాగే ఎంపీ అరవింద్ ఎల్లప్పుడూ మోడీ నిర్ణయాలకు లోబడే పనిచేస్తున్నారని, బండి సంజయ్‌ను విమర్శించే హక్కు ఎవరికీ లేదు.

## కొరటికల్‌లో ధాన్యం కొనగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం / మామడ :** మామడ మండలం కొరటికల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీ సోమ భీంరెడ్డి బుదవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మెన్ భీంరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, రైతలు మరణించిన ప్రతి వరి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేసే భాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు తాగునీరు, నీడతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కొరటికల్ గ్రామ సర్పంచ్ రాజేశ్వర్, అధ్యక్షత వహించగా, పిఎసిఎస్ డైరెక్టర్ ఏలేటి చిన్నారెడ్డి, నల్ల లింగారెడ్డి, పిఎసిఎస్ సిఇఓ రాజేందర్, నాయకులు ప్రశాంత్ రెడ్డి, రమేష్ తదితరులు హాజరయ్యారు.

## వేగంగా సాగుతున్న డిజిటల్ జనగణన ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** జిల్లాలో డిజిటల్ జనగణన 2027 ప్రక్రియ పకడ్బందీగా సాగుతోందని జిల్లా కలెక్టర్, భవేశ్ మిశ్రా వెల్లడించారు. గురువారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి జనగణన 2027 విది విధానాలు, సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ విసి హాల్ నుండి ఆయన జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నివేదికను వివరిస్తూ జిల్లాలో ఇప్పటి వరకు 93844 శాతం స్వయం గణన పూర్తయిందని, ఇప్పటి వరకు 12897 విజయవంతంగా ముగిశాయని వివరించారు. జనగణన విధుల్లో పాల్గొనే సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దబుష్టి సారించి, జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 44 శిక్షణ బ్యాచ్‌లు వంద శాతం లక్ష్యాన్ని చేరుకాన్నయని వివరించారు. క్షేత్రస్థాయి నిర్వహణకు, కీలకమైన 1551 హౌస్ లిఫ్టింగ్ బ్లాక్ డిమార్కేషన్ ప్రక్రియను ఆన్‌లైన్ పోర్టల్‌లతో వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు , సూపర్‌వైజర్లకు అవసరమైన కిట్ల పంపిణీ వేగంగా జరుగుతోందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సి.పి.ఓ. జీవరత్నం, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

### కలెక్టర్, ఎమ్మెల్యే పిలుపు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా టాస్క్ సౌజన్యంతో జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీరామ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. నిజామాబాద్, కామారెడ్డితలో కూడిన ఉమ్మడి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో యువత జాబ్‌మేళాకు తరలివచ్చారు. 71 కంపెనీల ద్వారా సుమారు 2000 మందికి ఉద్యోగాలు కల్పించబడ్డాయని నిర్వాహకులు ప్రకటించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి తదితరులు విచ్చేసి జాబ్‌మేళాను లాంఛనంగా ప్రారంభించి వివిధ కంపెనీలలో ఉద్యోగాల కోసం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. నిరుద్యోగులకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. సుమారు రెండు వేల మందికి నేరుగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని, మరికొందరికి అప్రెంటీస్ షిప్ ద్వారా శిక్షణ కోసం ఎంపిక చేశారన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, అదనపు కలెక్టర్ దిలీప్‌కుమార్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డివైఎస్ఓ పవన్‌కుమార్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్‌కుమార్, ఎన్ఐసీ అధికారి మధు, ఈడీఎం కార్తీక్, వంశీధర్‌రెడ్డి, టాస్క్ అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అకాల వర్షం... ఆందోళనలో అన్నదాతలు

**ప్రజాపక్షం/మోర్తాడ్‌:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం సాయంత్రం అకాల వర్షం కురవడంతో అన్నదాతలు ఆందోళనకు గురయ్యారు. పొలాలలో నూర్పిడి చేసి తీసుకువచ్చిన ధాన్యమంతా కల్లాలపై ఉండటంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. అయినప్పటికీ గురువారం సాయంత్రం వర్షం వచ్చే సూచనలు కనబడటంతో రైతులు ఒకరికొక్కరూ సహాయ సహకారాలు చేసుకుంటూ కల్లాలపై ఉన్న దాన్యాన్ని కుప్పలుగా చేసుకొని ఆ ధాన్యం కుప్పలపై టార్పిన్ పత్రాలు కప్పడం వల్ల ధాన్యం తడవకుండా జాగ్రతలు తీసుకున్నారు. ధాన్యం కల్లాలకు తీసుకువచ్చి దాదాపుగా 20రోజులు పైబడి అవుతున్నఅధికారులు దాన్యాన్ని సరైన సమయంలో తూకం వేయడం లేదని ఈ విషయం అధికారులను అడిగితే రైస్ మిల్లుల నుంచి లారీలు రావడం లేదని ఏదో సాకు చెప్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులు సోమవారం మోర్తాడ్ మండల కేంద్రాన్ని సందర్శించడంతో అధికార యంత్రానికి చలనం వచ్చి అధికారులు ధాన్యం కల్లాల వైపు చూస్తున్నారని రైతన్నలంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రోజరోజుకు దాన్యాన్ని తూకం వేస్తూ రైస్ ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించి రైతులు నష్టపోకుండా చూడాలని అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం సాయంత్రం అకాల వర్షం కురవడంతో అన్నదాతలు ఆందోళనకు గురయ్యారు. కొన్ని గ్రామాలలో కోసి ఆరబెట్టిన నువ్వుల పంట సైతం వర్షానికి తడిసిపోవడంతో రైతులు నష్టపోయారు. ధాన్యం కుప్పలు కూడా తడిపోవడంతో రైతులకు అపార నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా ప్రభుత్వాధికారులు రోజురోజు కు ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు.



## నిధుల్లేని కార్పోరేషన్లు ఎందుకు? అమరవేణి నర్సాగౌడ్ ప్రశ్న

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** రాష్ట్రంలోని వివిధ కార్పోరేషన్లకు చైర్మెన్లను నియమించడంపై తెలంగాణ గౌడ సంఘాల జేఏసి చైర్మెన్ అమరవేణి నర్సాగౌడ్ స్పందించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు విడుదల చేయకుండా, కేవలం పదవులను భర్తీ చేయడం వల్ల ప్రభుత్వానికి అదనపు ఖర్చు తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదని ఆయన విమర్శించారు. ముఖ్యంగా కల్లుగీత కార్పోరేషన్‌సహా అన్ని వృత్తిదారుల కార్పోరేషన్లకు తలా రూ. 5000 కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. నిధులు లేక వృత్తి ఆధారిత ఫెడరేషన్లు నిర్వీర్యం అవుతున్నాయని, కొత్తగా పదవులు చేపట్టిన వారు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టాలని సూచించారు. అగ్రకులాలకు కార్పోరేషన్ల అవసరం ఏముందని ప్రశ్నిస్తూ 20262027 బడ్జెట్ నిధులను వెంటనే విడుదల చేసి చేతి వృత్తులను ఆధునీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## టీ స్టాక్‌కు నిప్పు ... రూ. 5లక్షల ఆస్తి నష్టం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని సాటాపూర్ గేటు వద్ద గల పండరిపూర్ టీ స్టాల్ గురువారం ఉదయం అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో షెడ్డుతో పాటు లోపల ఉన్న ప్రిడ్జ్, ఫర్నిచర్, సీసీ కెమెరాలు, ఇతర హోటల్ సామాగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సుమారు 4 నుంచి 5 లక్షల రూపాయాల మేర నష్టం వాటిల్లినట్లు హోటల్ యజమాని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బాదిత యజమాని తెలిపిన వివరాల ప్రకారం గత మూడు నెలల క్రితం బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన రఘుపతి శివ అనే యువకునికి ఈ టీ స్టాల్ ను లీజుకు ఇచ్చారు. తమ మధ్య ఉన్న పాత కక్షల కారణంగానే శివ ఈ ఘాతుకానికి పాల్పడ్డారని యజమాని ఆరోపించారు. ఈ అగ్ని ప్రమాదం వల్ల తాము భారీగా నష్టపోయామని, నింధితుడి నుంచి తమకు ప్రాణభయం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు తక్షణమే విచారణ చేపట్టి బాధ్యుడైన రఘుపతి శివపై కఠిన చర్యలు తీసుకోవాలని తమకు రక్షణ కల్పించాలని శ్రీనివాస్ కోరారు.

## ప్రతిరోజు గ్రామాలను సూపర్ వైజర్లు పర్యవేక్షించాలి

### ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో జన గణనలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా సూపర్ వైజర్లు ఎన్ని మారేటర్లు ప్రతి ఇంటిని సందర్శించాలని దీని ద్వారా ప్రతి కుటుంబ వివరాలు సేకరించాలని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి అన్నారు. ఎడపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ వివరాలు సేకరించాలన్నారు. అంతేగాకుండా ప్రభుత్వం నుంచి వచ్చిన సామాగ్రిని అందచేయడం జరిగిందన్నారు. హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్‌లో భాగంగా గ్రామాలను బ్లాక్‌లుగా విభజించి ఒక్కో ఎన్యూమరేటర్లకు ఒక్కో బ్లాక్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ఈ విధంగా సేకరించిన సమాచారంతో వచ్చే ఏడాదితో నిర్వహించే జనగణన నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు సహకరించాలన్నారు.

## శ్రీధర్ బాబు ఆశీస్సులతో పేదల సొంతింటి కల సాకారం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**ప్రజాపక్షం/ముత్తారం :** శ్రీధర్ బాబు ఆశీస్సులతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మూగ అశ్వినికిషన్‌కు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది.అయితే ఇంటి స్లాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని స్లాబ్ పనులను ప్రారంభించారు. ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చి, వారికి నీడ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.అనంతరం లబ్ధిదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూగ రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు ఆకోజు అశోక్ చారి, మూగ సంపత్, మండల రాజు,పాండవుల స్వామి తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి సహకరించాలి



ప్రజాపక్షం/ నేరడిగొండ: కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని పీచర, నాగమల్యాల్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని కోరుతూ సర్పంచులు గురువారం ఆదిలాబాద్ డిఎఫ్ఓను కలిశారు. ఈ సందర్భంగా సర్పంచులు రాజేందర్, అమృత్ మాట్లాడుతూ అటవీ అధికారుల ఆంక్షల వల్ల గ్రామాల్లో త్రీఫేస్ కరెంటు, రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయని వివరించారు. మంజూరైన నిధులు వృథా అవుతున్నాయని, ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై డిఎఫ్ఓ స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## ఐటిడిఎ అధికారులకు డిజిటల్ సేవలపై శిక్షణ



ప్రజాపక్షం/ఉట్నూర్: ఐటీడీఏ కార్యాలయంలో యూనిట్ అధికారులకు డిజిటల్ సేవలపై గురువారం ఏపీఓ వసంతరావు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఇఆఫీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్ టు టెక్స్ట్, గూగుల్ డ్రైవ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. సాంకేతికతను వాడటం వల్ల ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందుతాయని ఏపీఓ తెలిపారు. అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి కూలీకి ఉపాధి హామీ పని కల్పించాలి

### పిడి రవీందర్ రాథోడ్

ప్రజాపక్షం/తలమడుగు: జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి ఉపాధి హామీ కింద పని కల్పించాలని డిఆర్‌డిఏ ప్రాజెక్టు అధికారి రవీందర్ రాథోడ్ తెలిపారు. గురువారం మండలంలోని కజ్జర్ల, దేవాపూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మండలంలో 10 వేల జాబ్ కార్డులు ఉన్నాయని, ప్రతి రోజూ కనీసం 3 వేల మంది కూలీలు పనులకు రావాలని సూచించారు. ఎండల దృష్ట్యా ఉదయం పూటనే పనులు ముగించుకోవాలని, పని ప్రదేశాల్లో కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. హరితహారం కోసం జూన్ మొదటి వారం కల్లా 1.50 లక్షల మొక్కలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏపీఓ మేఘమాలరెడ్డి, సర్పంచ్ నారాయణ రెడ్డి, ఈసీ ప్రవీణ్‌రావు పాల్గొన్నారు.



## సోలార్ విద్యుత్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/తలమడుగు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ సోలార్ విద్యుత్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి కోరారు. గురువారం సుంకిడి రైతు వేదికలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు. వ్యవసాయ సాగులో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. వానాకాలం సీజన్‌లో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు తమ పంట



వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సమ్మ, ఏఈఓలు రమేష్, స్వార్థి రెడ్డి, నవీన, సతీష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/మావల: పేద ఆడబిడ్డల పెళ్లిళ్ల భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తోందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ అర్బన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయల్ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఆమె చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ ఈ పథకాల లబ్ధికోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు లేదా అధికారులకు పిర్యాదు చేయాలని



సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జొన్న, మొక్కజొన్న కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/పిట్లం: పిట్లం మండలంలో రైతులను ఆదుకునేందుకు జొన్న, మొక్కజొన్న కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పిట్లం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ చేస్తున్న నిర్లక్ష్యపు ధోరణి వల్ల, నియంతృత్వ పోకడల వల్ల తెలంగాణ వ్యాప్తంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారని వారు అన్నారు. జొన్న, మొక్కజొన్న తక్షణమే కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడం హేయమైన చర్యఅని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వలన ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు వెనుకంజలో ఉన్నాయన్నారు. ప్రతికూలంగా ఉన్న వాతావరణ పరిస్థితులతో ఓ వైపు కంటిపై కునుకులేకుండా ఉన్నారని, ఇటు కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల వలన కుమిలిపోతున్నారన్నారు. జొన్న, మొక్కజొన్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయాలని, లేనియెడల వారం రోజుల్లో పిట్లం మండల రైతులకు మద్దతుగా నిలిచి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. వెంకట్‌రాంరెడ్డి, మండల అధ్యక్షుడు వాసు రమేష్, మాజీ ఎంపీపీ రజినీకాంత్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మెన్ నారాయణరెడ్డి, బండపల్లి సర్పంచు శ్రీకాంత్‌యాదవ్, జంబిగె హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు సిబ్బందిని సన్మానించిన ఎస్ఐ

ప్రజాపక్షం/పిట్లం: పిట్లం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో వారిని ఎస్సై ఆంజనేయులు గురువారం శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ సాయాగౌడ్, కానిస్టేబుళ్ళు మహేందర్, సాయాగౌడ్, వెంకాగౌడ్ తదితరులు ఎస్సై చేత సన్మానం పొందిన వారిలో ఉన్నారు. బదిలీపై వెళ్ళిన చోట నిస్వార్థపు సేవలు చేసి ప్రజలు, ప్రజాప్రతినిధుల మన్ననలు పొందాలని ఎస్సై బదిలీ అయిన పోలీసు సిబ్బందికి సూచించారు.



## లబ్ధిదారులకు షాదీముభారక్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/పిట్లం: పిట్లం మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు షాదీముభారక్ లబ్ధిదారులకు గ్రామ సర్పంచు లావణ్య భాస్కర్ యాదవ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రమాణస్వీకారం చేసిన సొసైటీ చైర్మన్

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం చైర్మెన్ కయ్యం నర్సింహారెడ్డి గురువారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ నర్సింహారెడ్డి డైరెక్టర్లను, సీఈఓ సంఘమేశ్వర్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరు నిస్వార్ధంగా సేవలందించి రైతుల మెప్పు పొందాలని కోరారు. సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## శుభకార్యంలో పాల్గొన్న ఎఐసిసి సెక్రటరీ

ప్రజాపక్షం/నిజాంసాగర్: కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్ కుమారుడు అవనిష్ పుట్టుపంచలు మహోత్సవం గురువారం హైదరాబాద్ షామీర్‌పేట్‌లోని లియోనియా రిసార్ట్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్‌కుమార్ షెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఇతర ప్రముఖులు హాజరై అవనిష్‌ను ఆశీర్వదించారు. రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పార్టీ నాయకులు సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పుట్టుపంచెలు పాల్గొన్నారు.

## విత్తన షాపులపై టాస్క్ ఫోర్స్ తనిఖీలు



ప్రజాపక్షం/ నేరడిగొండ: మండలంలోని విత్తన, ఫర్టిలైజర్ దుకాణాలలో గురువారం మండల టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించింది. డీలర్లు నిల్వలు, ధరల పట్టికను బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు మోసపోకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రశీదులు తీసుకుని భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణవేణి, టాస్క్ ఫోర్స్ సభ్యులు నాగరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోతాదుకు మించి ఎరువులు వాడరాదు: శాస్త్రవేత్తలు




ప్రజాపక్షం/ నేరడిగొండ: మండలంలోని వాంకిడి గ్రామంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ జి. మంజులత, డాక్టర్ అనిత హాజరై మాట్లాడారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు, యూరియా వాడకం తగ్గించాలని, అవసర మేరకు మాత్రమే పురుగుల మందులు వాడాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను పాటించాలని, విత్తన శుద్ధి చేసిన తర్వాతే విత్తనాలు నాటుకోవాలని వివరించారు. చీడపీడల నివారణకు సమగ్ర కీటక నిర్వహణ పద్ధతులు, పసుపు జిగురు అట్టలు, ఫెరోమోన్ ట్రాప్స్ వినియోగించాలని కోరారు. రైతులు సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపాలని, సాగు నీటిని ఆదా చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓ హరీష్, సర్పంచ్ లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## నష్టపోయిన జొన్న రైతును ఆదుకోవాలి



ప్రజాపక్షం/ నేరడిగొండ: మండలంలోని సవర్గం గ్రామ శివారులో విద్యుత్ ప్రమాదంతో దగ్ధమైన జొన్న రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ జాదవ్ కళ్యాణి మహేందర్ కోరారు. బుధవారం రైతు పేరుమండ్ల చిన్నయ్యకు చెందిన సుమారు 40 క్వింటాళ్ల జొన్న పంట అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించారు. ఆర్ఐ నాగరావ్ పంచనామా నిర్వహించి, నివేదికను ఉన్నతాధికారుకు పంపుతామని తెలిపారు. చేతికొచ్చిన పంట కళ్లముందే బూడిద కావడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు అధికారులను విన్నవించారు. సర్పంచ్ గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



ప్రజాపక్షం / భైంసా : భైంసా పట్టణంలో అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతున్నదని అందిన విశ్వసనీయ సమాచారంపై వెంటనే పోలీసులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆర్.టి.ఓ. చెక్‌పోస్టు వద్ద సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా సరైన అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 4సుక ట్రాక్టర్లు గుర్తించబడినవి. సంబంధిత వాహనదారులను విచారించగా సరైన పత్రాలు చూపించలేకపోయినందున అట్టి 4 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి , సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతుందన్నారు.

## అకాల వర్షానికి తడిసిన మొక్కజొన్న పంట


ప్రజాపక్షం / తానూర్ : రైతులు గత రెండు రోజుల నుండి కొనుగోలు కేంద్రాల వద్ద మొక్కజొన్న కుప్పలు వేసి కాపల కాస్తున్నారు. గురువారం కురిసిన అకాల వర్షంతో ధాన్యం తడిసి పోవడంతో పాటు గాలి దుమారానికి పంటను తడవకుండా కప్పిన టార్పలిన్, ఎగిరి పోవడంతో తడిసి ముద్దయ్యాయి, కుప్పల కింద వర్షపు నీరు నిలువ కావడంతో ఆగ్రహించిన రైతులు తానూన్, బెల్తరోడా రోడుడపై బైటాయించి ధర్నా చేస్తూ నిరసనలు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న తహసిల్దార్ మహేందర్ నాథ్, పి.ఎ.సి.ఎస్. సి.ఇ.ఓ. సాయారెడ్డి ధర్నా చేస్తున్న రైతుల వద్దకు చేరుకుని సముదాయించిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సత్వరమే మక్క తూకం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ధర్నాతో రోడ్డుకు ఇరువైపుల వాహనలు ఆగిపోయాయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ధాన్యం తరలించేందుకు అవసరమైనప లారీలు ఐదు వస్తున్నాయని అదే విధంగా గోనె సంచులు కొరత లేకుండా చూస్తామని తహసల్దిర్ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. పంట కొనుగోలు సైతం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రైతులు చేస్తున్న ధర్నాకు నియోజకవర్గ యువనేత బాజీరావు మద్దతు తెలిపారు. సకాలంలో ధన్యాం కొనుగోలు చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఆయన అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేందాలు పారంభం

ప్రజాపక్షం / దిలావర్‌పూర్ : మండలంలోని సాంగ్వి , కాల్వ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పి.ఎ.సి.ఎస్. ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పి.ఎ.సి.ఎస్. చైర్మెన్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందగలరని తెలిపారు. సాంగ్వి సర్పంచ్ కుచర్ల ధర్మవ్వ, కాల్వ సర్పంచ్ రోజా, పి.ఎ.సి.ఎస్. , సి.ఇ.ఓ. అశోక్, పంచాయతీ కార్యదర్శి ఆకాష్, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా శివానీ స్కూల్ నిర్వహణ

### గుర్తింపు రద్దు చేయాలని ఎంఇఒకు ఫిర్యాదు



ప్రజాపక్షం / మందమర్రిః మందమర్రి పట్టణంలోని శివాని హైస్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, తక్షణమే దాని గుర్తింపు రద్దు చేసి సీజ్ చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు మందమర్రి మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. శివాని హైస్కూల్ యాజమాన్యం అనుమతి లేకుండానే శివాని శ్రీ రామ్ స్కూల్ పేరుతో ప్రచారం నిర్వహిస్తూ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తోందని విమర్శించారు. భవనం మార్పునకు అధికారుల నుండి అనుమతి పొందకుండానే, నిర్మాణంలో ఉన్న కొత్త భవనాన్ని చూపిస్తూ తల్లిదండ్రులను, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1 ప్రకారం కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినప్పటికీ, పత్రాల్లో ఉన్నట్లు చూపి అనుమతులు పొందారని ఆరోపించారు. ఐఐటి, నీట్ ఫౌండేషన్, నవోదయ కోచింగ్ తో పాటు జూనియర్, డిగ్రీ కళాశాలల పేరుతో అక్రమంగా ప్రచారం చేస్తూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడంపై నిర్లక్ష్యం కనిపిస్తోందని, తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఫిర్యాదు ప్రతిని జిల్లా కలెక్టర్, డిఈఓ ఇతర ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

### జాతీయ రహదారిపై ఆరు గంటల నిరసన



ప్రజాపక్షం / హాజీపూర్ః మండలంలోని గుడిపేట్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ రైతులు గురువారం 63వ జాతీయ రహదారిపై గురువారం ధర్నా చేపట్టారు. సుమారు ఆరు గంటల పాటు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. కొనుగోలు కేంద్రంలో తూకం వేయడం లేదని, లారీలు రాకపోవడంతో ధాన్యం తరలింపు నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజుల క్రితమే కోతలు పూర్తయినా అధికారులు పట్టించుకోవడం లేదని, నిబంధనల ప్రకారం తేమ శాతం ఉన్నప్పటికీ కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికే తూకం వేసిన 1500 బస్తాలు అకాల వర్షానికి తడిసిపోయాయని, వాటిని వెంటనే మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. నిరసన స్థలానికి చేరుకున్న ఎస్సై కిరణ్ కుమార్ అధికారులతో మాట్లాడి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. అనంతరం కొనుగోలు కేంద్రానికి వచ్చిన తహసీల్దార్ పుష్పలత, డిఆర్డిఓ కిషన్ కాళ్లను రైతులు మొక్కి తమ ధాన్యాన్ని కాపాడాలని వేడుకున్నారు. తడిసిన బస్తాలను వెంటనే తరలించాలని ప్రాధేయపడ్డారు. స్పందించిన డిఆర్డిఓ కిషన్ లారీ కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే రెండు లారీలను కేంద్రానికి పంపాలని ఆదేశించారు. ఇకపై కొనుగోళ్లు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు బుదారపు మల్లేష్, తిరుపతి, భూమయ్య పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య సభల సమన్వయకర్తగా జమీ ప్రసాదరావు

ప్రజాపక్షం / మందమర్రిః తెలుగు భాషా సంస్కృతులను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేందుకు నిర్వహించే 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల సమన్వయకర్తగా మందమర్రి సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యాసాగర్ జమీ ప్రసాదరావు నియమితులయ్యారు. శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జూన్ 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరంలో ఈ మహాసభలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుండి సాహితీవేత్తలు, కవులు, రచయితలు, భాషాభిమానులు ఈ సభల్లో భారీ సంఖ్యలో పాల్గొననున్నారు. తెలుగు సాహిత్య వికాసం, భాషా పరిరక్షణ ధ్యేయంగా జరుగుతున్న ఈ సభలు తెలుగు జాతి ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో సాహిత్య సభలు, కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. తెలుగు భాషకు ప్రపంచ గుర్తింపు తీసుకురావడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ప్రసాదరావు సమన్వయకర్తగా నియామకం పట్ల మంచిర్యాల జిల్లా సాహితీ, సాంస్కృతిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



## రక్తదానంతో ప్రాణదాతలు కండి

ప్రజాపక్షం / నిర్మల్ రూరల్ : మనం ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాలను కాపాడుతుందని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పాల గణేస్ చక్రవర్తి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం (ఇంటర్నేషనల్ నర్సెస్ డే) సందర్భంగా నిర్మల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదానంపై అవగాహన అవసరం. ఈ సందర్భంగా గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ, రక్తదానం చేయడం పట్ల ప్రజల్లో ఉన్న అపోహాలు తొలగిపోవాలని కోరారు. ఆరోగ్యవంతుడైన ప్రతి వ్యక్తి రక్తదానం చేయాలని, దీనివల్ల శరీరానికి ఎటువంటి నష్టం కలగదని స్పష్టం చేశారు. మన శరీరంలోని రక్తకణాలకు అవసరమైన రక్తాన్ని తిరిగి తయారుచేసుకునే శక్తి ఉంటుందని ఆయన వివరించారు. అత్యవసర సమయాల్లో ప్రాణవాయువు ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో చాలామంది సమయానికి రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి అత్యవసర పరిస్థితుల్లో మనం చేసే రక్తదానం ఎంతోమందికి పునర్జన్మను ఇస్తుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. వైద్యులు రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించగా, కౌన్సిలర్ కత్తి నరేందర్, ఆసుపత్రి సిబ్బంది, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఉపాధి పనుల పరిశీలన



ప్రజాపక్షం / వాంకిడిః వాంకిడి మండలంలోని డోడ్డీగూడ, ఎనగొంది గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఉప సర్పంచ్ దుర్గం భీంరావు, పంచాయతీ కార్యదర్శి రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడి పనుల పురోగతిని, వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని ప్రదేశాల్లో గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి వసతి కల్పించినట్లు తెలిపారు. కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ఆశా వర్కర్ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ వినియోగంపై కార్మికులకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు, మేట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాడవి జైరాం, నాగోశే నిర్మల, ఆశా వర్కర్లు గోదుబాయి, భీంబాయి, మేట్లు సోనేరావు, ఆనంద్ రావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



ప్రజాపక్షం / జన్నారంః జన్నారం మండలం కాలమడుగు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాలలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర సాగుపై ప్రత్యేక అవగాహన కల్పించారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని, మట్టి పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులు వాడాలని సూచించారు. పంట వైవిధ్యం, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వరి రకాల ఎంపిక, నీటి ఆదా పద్ధతులపై రైతులకు వివరించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించే మార్గాలను శాస్త్రవేత్తలు సూచించారు. సాగులో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వారు ప్రత్యక్షంగా చర్చించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సానుకూలంగా స్పందించి అభినందించారు. సర్పంచ్ బొంతల మల్లేష్ దివ్య, సంబంధిత శాఖ అధికారులు, సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

## పోయిన మొబైల్ గంటల్లోనే గుర్తించిన పోలీసులు

ప్రజాపక్షం / వాంకిడిః ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వాంకిడి పోలీసులు గంటల వ్యవధిలోనే పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించారు. మండలంలోని బంబార గ్రామ పరిధిలో గల బనార్ కొసర ప్రాంతంలో కొట్నాక సోమాజీ అనే వ్యక్తి తన ఫోన్‌ను ప్రమాదవశాత్తు పోగొట్టుకున్నారు. బాధితుడు వెంటనే డయల్100కు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ మహేందర్ తక్షణమే స్పందించారు. ఎస్ఐ ఆదేశాల మేరకు బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ సయ్యద్ నయీమ్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సాంకేతిక సహాయంతో ఫోన్ లొకేషన్‌ను ట్రాక్ చేసి కేవలం గంటల్లోనే దానిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోయిన మొబైల్‌ను బాధితుడు సోమాజీకి అందజేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి తన ఫోన్ దొరికినందుకు బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమయాల్లో పోలీసులు చూపిస్తున్న చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

